II SEMESTER
CONTENTS
विषयानुक्रमणिका
पाठ्यक्रमः

प्रथमविभागःUNIT-1 पद्यकाव्यम्
१ .वसिष्ठाश्रमगमनम् – रघुवंशम् -महाकविकालिदासः

द्वितीयविभागःUNIT- II
चम्पूः, नीतिकाव्यम्
२ .गङ्गावतरणम् - चम्पूरामायणम् - भोजः
३ .उपदेशामृतम् - मलयालयतीन्द्रस्य - समुद्राललक्ष्मणय्य उपदेशामृतम्

तृतीयविभागःUNIT- III गद्यम्, नवला (NOVEL)
४ .पुष्पोद्भवचरित्रम् दशकुमारचरितम् -दण्डी
५ .कृषिफलम् -कालाय तस्मै नमः श्री ओगेटि परीक्षित् शर्मा

चतुर्थविभागःUNIT- IV व्याकरणम्
६ .अजन्तशब्दाः
(नदी, तनु, वधू, मातृ, फल, वारि, मधु)
७ .धातवः
(युध्, इष, लिख, कृ, क्रीज्, कथ, रमु, वदि)

पञ्चमविभागःUNIT-V - व्याकरणम्
८ .सन्धयः(हल्सन्धिः, विसर्गसन्धिः)
९ .समासाः(अव्ययीभावः, बहुव्रीहिः)

SEMESTER-II

UNIT -1

पद्यकाव्यम्

1.वसिष्ठाश्रमगमनम्

महाकविः कालिदासः

मूलग्रन्थः रघुवंशमहाकाव्यम् ।

कविः :महाकविः कालिदासः

<u>कविपरिचयः</u>

"कविकुलगुरुः कालिदासो विलासः' इति सहृदयैः संस्तुतः महाकविः कालिदासः सर्वेषां काव्यनिर्माणे मार्गदर्शकैः उत्तमप्रतिभागुणैः कविलोकगुरुत्वम् आवहति। अस्य लोकोत्तररचनाचातुर्यवशात् सरस्वत्याः विलास एव कालिदासः इति प्रसिद्धिः समागता। तदनन्तरकालिकसंस्कृतकविषु अस्य कवेः प्रभावः

सुदृढो विरोजते। अस्य जन्मस्थानं जीवनरनवेदिका च उज्जयिनीति चारित्रकविबुधाः अभिप्रयन्ति। मेघदूतकाव्ये निबद्धम् उज्जयिनीप्रान्तवर्णनम् अस्य जन्मस्थानप्रणयं सुभृशं व्यनक्ति। कालिदासस्य कालः अद्यापि चर्चनीयांश एव। परन्तु कविरयं क्री.श .प्रथमशताब्दीयः इति बहवो विद्वांसः निर्धारयन्ति।

## కవి పరిచయము :

"సరస్వతీ దేవి యొక్క విలాసము" అని సహృదయులచే స్తుతించబడిన మహాకవి కాళిదాసు కావ్య నిర్మాణమునందు మార్గదర్శకములైన ఉత్తమ ప్రతిభా గుణములతో కవులందరికి గురువై ప్రకాశించుచున్నాడు. ఇతడు తన లోకోత్తరమైన రచనా చాతుర్యము వలన సరస్వతీ దేవి యొక్క విలాసమే కాళిదాసు అని ప్రసిద్ధి చెందినాడు. తరువాతి కాలమునందలి సంస్కృత కవుల యందు ఈ కవి యొక్క ప్రభావము స్పష్టముగా కనబడుచున్నది.

ఈయన జన్మస్థానము, జీవించిన ప్రదేశము కూడ ఉజ్జయిని అని చరిత్రకారుల అభిప్రాయము. మేఘదూత కావ్యమునందలి ఉజ్జయినీ ప్రాంత వర్ణనము ఈయనకు పుట్టిన ప్రదేశమునందు కల ప్రేమను తెలియజేయుచున్నది. కాళిదాసు యొక్క కాలము ఇప్పటికీ చర్చనీయాంశమే. కాని చాలామంది విద్వాంసులు కాళిదాసు యొక్క కాలము క్రీ.శ. ఒకటవ శతాబ్దియని నిర్ధారించుచున్నారు.

## कालिदासकृतयः-

महाकाव्ये -१ .रघुवंशम् -सूर्यवंशे जातानां राज्ञां रघ्वादीनां समुदात्त चरित्राणि वर्णितानि।

२ .कुमारसम्भवम् -शिवपार्वत्योः दिव्यप्रणयफलभूतस्य कुमारजननस्य भव्यवृत्तान्तः जगतां श्रेयस्करत्वेन मनोज्ञतया अभिवर्णितः।

लघुकाव्ये -१ .ऋतुसंहारः वसन्तादीनाम् ऋतूनां वर्णनमत्र उपनिबद्धम्।

२ .मेघदूतम् -परिमाणेन लघ्वपि काव्यमेतत् प्रपञ्चसाहित्ये अलघु यशः समपादयत् । कश्चन यक्षः शापात् भूनिपतितः सन् अलकानगरे स्थितां स्वीयां प्रियां प्रति मेघद्वारा सन्देशं प्रेषयामास।

रूपकाणि -१ .मालविकाग्निमित्रम् -मालविका कथानायिका अग्निमित्रश्च राजा नायकः । तयोः प्रणयवृत्तं नाटकेऽस्मिन् मनोज्ञतया अभिवर्णितम्।

२ .विक्रमोर्वशीयम् -चक्रवर्तिनो विक्रमार्कस्य ऊर्वशीनाम्न्याः अप्सरसः प्रेमोदन्तः अत्र उपनिबद्धः।

३ .अभिज्ञानशाकुन्तलम् -शकुन्तला -दुष्यन्तयोः रम्यवृत्तं कालिदासेन रसभरितनाटकरूपेण परिवर्तितम्।

कालिदासस्य सर्वेषु ग्रन्थेषु शाकुन्तलं श्रेष्ठतमम् इति विबुधाः कीर्तयन्ति।

కాళిదాసు యొక్క రచనలు:

మహాకావ్యములు : 1. రఘువంశము : సూర్యవంశరాజులైన రఘువు మొదలగు రాజుల యొక్క ఉదాత్త చరిత్రలు వర్ణించబడినవి.

2. కుమార సంభవము : ఇందు శివపార్వతుల యొక్క దివ్య ప్రణయమునకు ఫలమైన, లోక కల్యాణదాయకమైన కుమారస్వామి యొక్క జన్మ వృత్తాంతము మనోరంజకముగా వర్ణించబడినది.

లఘు కావ్యములు : 1. ఋతుసంహారము : ఇందు వసంతము మొదలగు ఋతువులు వర్ణించబడినవి.

2. మేఘదూతము : పరిమాణంలో చిన్నదైనప్పటికీ ఈ కావ్యం ప్రపంచ సాహిత్యంలో గొప్ప కీర్తిని సంపాదించింది. శాపము వలన భూమి మీదకు వచ్చిన ఒక యక్షుడు అలకా నగరములోనున్న తన ప్రియురాలికి మేఘము ద్వారా సందేశమును పంపుట ఇందులోని ప్రధాన వృత్తాంతము.

రూపకములు: 1. మాలవికాగ్నిమిత్రము : ఇందు మాళవిక కథానాయిక. అగ్నిమిత్రుడను రాజు నాయకుడు. వీరిద్దరి ప్రణయ వృత్తాంతము ఈ నాటకమునందు మనోహరముగా వర్ణించబడినది.
2. విక్రమోర్వశీయము : చక్రవర్తియైన విక్రమార్కుడు అప్సరసయైన ఊర్వశి వీరిద్దరి ప్రేమ వృత్తాంతము ఇందు వర్ణించబడినది.
3. అభిజ్ఞానశాకుంతలము : శకుంతల, దుష్యంతుల వృత్తాంతము అత్యంత మనోహరమైన నాటకముగా వ్రాయబడినది. ఇది కాళిదాసు రచించిన గ్రంథము లన్నింటిలోను ఉత్తమమైన రచనగా పండితులచే ప్రశంసించబడుచున్నది.

# महाकवि कालिदासः



## प्रस्तुतपाठ्यांशः

प्रस्तुतः पाठ्यभाग :रघुवंशमहाकाव्ये प्रथमसर्गात् संगृहीतः। एषः सुदक्षिणादिलीपयोः राजदम्पत्योः वसिष्ठाश्रमगमनसन्दर्भं मनोज्ञतया अभिवर्णयति। सूर्यवंश्यानां राज्ञाम् आद्यः वैवस्वतमनुः आसीत्। तस्य वंशे दिलीपः इति राजा प्रसूतः। सः धर्मस्वरूपः व्यराजता तस्य वंशे दिलीपः इति पत्नी आसीत्। तयोः चिरादपि सन्ततिः नाभवत्। तदर्थं तपस्यादिकम् आचरितुं राजा स्वीयं राज्यभार मन्त्रिषु निहितवान्। तौ राजदम्पती पुत्रप्राप्तये कमपि उपायं ज्ञातुं राजगुरोः महर्षेः वसिष्ठस्य आश्रमं प्रस्थितौ। तस्मिन् सन्दर्भे कालिदासः इमान् विषयान् हृदयावर्जकत्वेन वर्णयामास -प्रस्थितयोः राजदम्पत्योः वर्णनम्। मार्गे ताभ्यां दृष्टानि रमणीयानि प्रकृतिदृश्यानि। वसिष्ठाश्रमस्य वर्णनम्। प्रस्तुतपाठ्यभागात् विद्यार्थिभिः ज्ञातव्याः अंशाः

प्रस्तूयन्तेमहाकविः कालिदासः प्रकृतिप्रियः प्रकृतिवर्णने कुशलश्च।

पूर्वं मुनीनाम् आश्रमाः पवित्राः प्रशान्तरमणीयाश्च।

राजानः आश्रमपर्यावरणपरिरक्षणे श्रद्धालवः आसन्।

**‘नक्षत्राङ्गिताः श्लोकाः कण्ठस्थीकरणीयाः तेषां भावाश्च पठनीयाः।**

## ప్రస్తుత పాఠ్యాంశము :

ప్రస్తుత పాఠ్యభాగము రఘువంశ మహాకావ్యములోని మొదటి సర్గ నుండి గ్రహించబడినది. ఇందు రాజదంపతులైన సుదక్షిణా దిలీపులు వశిష్ఠాశ్రమమునకు వెళ్లు వృత్తాంతము మనోహరముగా వర్ణించబడినది. సూర్యవంశరాజులలో మొదటివాడు వైవస్వతమనువు. అతని యొక్క వంశమునందు దిలీపుడు అను రాజు జన్మించెను. ధర్మ స్వరూపుడైన ఆ రాజు భార్య పేరు సుదక్షిణాదేవి. ఆ దంపతులకు చాలాకాలము వరకు సంతానం కలుగలేదు. దాని కొలుకు తపస్సు చేయుటకు రాజు తన రాజ్యభారము మంత్రులయందు ఉంచెను. ఆ రాజ దంపతులు సంతానము పొందు ఉపాయము తెలుసుకొనుటకు రాజ గురువైన వశిష్ఠ మహర్షి ఆశ్రమమునకు బయలుదేరిరి. ఆ సందర్భమునందు కాళిదాసు ఈ క్రింది అంశములను మనోరంజకముగా వర్ణించెను.

* ఆశ్రమమునకు బయలుదేరిన రాజదంపతుల వర్ణనము.
* మార్గమధ్యమున వారు చూసిన రమణీయమైన ప్రకృతి దృశ్యములు,
*వశిష్టాశ్రమ వర్ణన

ప్రస్తుత పాఠ్యభాగము నుండి విద్యార్థులు తెలుసుకొనవలసిన అంశములు:

* మహాకవి కాళిదాసు ప్రకృతి ప్రియుడు ; ప్రకృతిని వర్ణించడంలో నేర్పరి.
* పూర్వము మునుల ఆశ్రమములు పవిత్రములు; ప్రశాంత రమణీయములు.
*రాజులు ఆశ్రమ వాతావరణమును రక్షించుటలో శ్రద్ధ చూపించెడివారు.

**సూచన : నక్షత్రము గుర్తు కల శ్లోకములు, వాటి భావములు కంఠస్థము చేయవలెను.**

పాఠ్యాంశము

1. अथाभ्याचर्य विधातारं प्रयतौ पुत्रकाम्यया।
तौ दम्पती वशिष्ठस्य गुरोर्जग्मतुराश्रमम् ॥
అథాభ్యర్చ్య విధాతారం ప్రయతౌ పుత్రకామ్యయా |
తౌ దంపతీ వశిష్ఠస్య గురోర్జగ్మతురాశ్రమమ్ ||

భావము : తరువాత ఆ సుదక్షిణా దిలీపులు పుత్ర సంతానము కలుగవలెనను కోరికతో, పవిత్రులై బ్రహ్మను పూజించి, తమ కులగురువైన వశిష్ఠ మహర్షి ఆశ్రమమునకు బయలుదేరిరి.

*2. स्निग्धगांभीरनिर्घोषमेकं स्यंदनमास्थितौ
प्रावृषेण्यं पयोवाहं विद्युदैरावताविव ।।
స్నిగ్ధగంభీరనిర్ఘోషమేకం స్యందనమాస్థితౌ |
ప్రావృషేణ్యం పయోవాహం విద్యుదైరావతావివ ||

భావము : ఆ సుదక్షిణా దిలీపులు శ్రావ్యమైన ధ్వని కలిగిన ఒక రథముపై ఎక్కి బయలుదేరిరి. రథమును ఎక్కిన వారిరువురూ వర్షాకాలపు మేఘమును ఎక్కిన మెరుపు, ఐరావతముల వలె ప్రకాశించుచుండిరి.

విశేషము : ఐరావతము అనగా ఇంద్రుని ఏనుగు. ఇది తెల్లగానుండును. దేవదానవులు క్షీరసాగర మథనము చేసినప్పుడు క్షీరసాగరము నుండి ఆవిర్భవించినది.

3. मा बुधाश्रमपीडेति परिमेयपुरस्सरौ|
अनुभावविशेषात्तु सेनापरिवृताविव ।।
మా భూదాశ్రమపీడేతి పరిమేయపురస్సరౌ |
అనుభావవిశేషాత్తు సేనాపరివృతావివ ||

భావము : ఈ వశిష్టాశ్రమమునకు అసౌకర్యము కలుగకూడదని భావించి, సుదక్షిణా దిలీపులు కొద్దిపాటి పరివారముతోనే బయలుదేరిరి. అయినప్పటికీ వారి తేజస్సు వలన వారు సేనతో కూడియున్న వారివలె కనబడుచుండిరి.

4. सेव्यमानौ सुखास्पर्शैः शालनिर्यासगंधिभिः|
पुष्परेणूत्किरैर्वातैराधूतवनराजिभिः ॥
సేవ్యమానౌ సుఖస్పర్శైః శాల నిర్యాసగంధిభిః |
పుష్పరేణూత్కిరైర్వాతై రాధూతవనరాజిభిః ||

భావము : అడవిలోని వృక్షముల వరుసలను కొద్దిగా ఊపుచూ, మెల్లని వాయువుల సర్జ వృక్షముల యొక్క జిగురు యొక్క పరిమళముతో కూడినపై పుష్పముల యొక్క పుప్పొడిని పెదజల్లుచూ శరీరమునకు హాయి కలుగునట్లుగా తగులుచూ ఆ సుదక్షిణా దిలీపులను సేవించుచుండినవి.

*5. मनोभिरामा: श्रुण्वनंतौ रथनेमिस्वनोमुखै: ।
षड्जसंवादिनीः केका द्विधा भिन्नाः शिखण्डिभिः ॥
మనోభిరామాః శృణ్వన్తౌ రథనేమిస్వనోన్ముఖైః |
షడ్జసంవాదినీ: కేకా ద్విధా భిన్నా : శిఖండిభిః ||

భావము : దారిలో వారి రథచక్రముల ధ్వనిని విని, మేఘ ధ్వనియని భ్రమపడిన నెమళ్లు ముఖములు పైకెత్తి ఆనందముతో కూసినవి. ఆ కూతలు షడ్జస్వరము వలె రెండు విధములుగా వినబడుచూ మనోహరములై యుండినవి. అట్టి ధ్వనిని ఆనందముతో వినుచూ సుదక్షిణా దిలీపులు ప్రయాణము సాగించిరి.
విశేషాంశములు : షడ్జమనగా సప్తస్వరములలో ఒక స్వరము. సప్త స్వరములనగా నిషాదము, ఋషభము, గాంధారము, షడ్జము, మధ్యమము, దైవతము, నిషాదము. నెమలి యొక్క కూత షడ్జ స్వరమును పోలియుండునని ప్రతీతి.

6. परस्पराक्षिसादृश्यमदूरोज्झितवर्त्मसु।
मृगद्वन्द्वेषु पश्यन्तौ स्यन्दनाबद्धदृष्टिषु ॥
పరస్పరాక్షిసాదృశ్యమదూరోజిత వర్మసు |
మృగద్వన్ద్వేషు పశ్యన్తౌ స్యందనాబద్ధదృష్టిసు ||

భావము : వారి వలన తమకు భయము లేదను నమ్మకముతో రథమునకు కొద్దిగా మాత్రమే దారి ఇచ్చినవై, రథము వైపే చూచుచుండినవి. అప్పుడు సుదక్షిణాదిలీపులు లేళ్ల జంట యొక్క కన్నులతో తమ కన్నుల పోలికను పరస్పరము చూచుచుండిరి. అనగా మగజింక కన్నులతో దిలీప మహారాజు కన్నులను పోల్చుచూ సుదక్షిణా దేవి, ఆడజింక కన్నులయందు సుదక్షిణాదేవి కన్నుల పోల్చుచూ దిలీప మహారాజు చూచుచుండిరి.

*7. श्रेणीबन्धाद वितन्वद्भिरस्तंभं तोरणस्त्रजम|
सारसैः कलनिहदैः क्वचिदुन्नमिताननौ ॥
శ్రేణీబంధాద్ వితన్వద్భిరస్తమ్భాం తోరణస్రజమ్
సారసైః కలనిర్హ్రాదైః క్వ చిదున్న మితాననౌ ||

భావము : ఒక్కొక్కచోట ఆ సుదక్షిణా దిలీపులు ద్వారములయందు స్తంభములు లేకుండ నిరాధారముగా కట్టిన తోరణముల వలె కన్పించుచున్న | సారస పక్షుల బారులను, వాటి మధురమైన ధ్వనిని విని తల ఎత్తి చూచుచూ, ప్రయాణము సాగించిరి.

8. पवनस्यानुकूलत्वात् प्रार्थनासिद्धिशंसिनः ।
रजोभिस्तुरगोत्कीर्णैरस्पृष्टालकवेष्टनौ ॥
పవనస్యానుకూలత్వాత్ ప్రార్థనాసిద్ధిశంసినః |
రజోభిస్తురగోత్కీర్ణైరస్పృష్టాలకవేష్టనౌ ||

భావము : అనుకూలమైన వాయువు ఆ రాజదంపతుల కోరిక నేరవేరునని సూచించుటయేగాక, గుర్రములు రేపిన ధూళి సుదక్షిణా ముంగురులను, దిలీపుని తలపాగాను తాకకుండునట్లు ముందరికి తీసుకొనిపోవుచూ వారిని సేవించుచుండెను.

*9. सरसीष्वरविन्दानां वीचिविक्षोभशीतलम्।
आमोदमुपजिघ्रन्तौ स्वनिः श्वासानुकारिणम् ।।
శో సరసీష్వరవిందానాం వీచివిక్షోభశీతలమ్ |
ఆమోదముపజిఘ్రంతా స్వనిఃశ్వాసానుకారిణమ్ ||

భావము : ఆ రాజదంపతులు దారిలో అలల కదలికచేత చల్లనైన, తమ నిట్టూర్పులను పోలియున్న పద్మముల పరిమళమును ఆస్వాదించుచూ వెళ్లిరి.
విశేషము : ఉత్తమ జాతికి చెందిన వారగుటచే వారి నిట్టూర్పులు కూడ సుగంధ భరితములని ఇచ్చట సూచించబడినది.

10. ग्रामेषवत्मविसृष्टेषु यूपचिह्नेषु यज्वनाम।
अमोघाः प्रतिगृह्णन्तावानुपदमाशिषः ।।
గ్రామేష్వాత్మ విస్మృజేషు యూపచిహ్నేషు యజ్వనామ్ |
అమోఘః ప్రతిగృహ వర్ష్యాను పదమాశిషః ||

భావము : తమచే దానము చేయబడినట్టి, యూపస్తంభములు గుర్తుగా కలిగినట్టి గ్రామము యందు యాగములు చేసిన ఉత్తముల నుండి గౌరవముగా సమర్థించబడిన నీటిని, వారి అమోఘమైన ఆశీస్సులను స్వీకరించుచూ ప్రయాణమును కొనసాగించిరి.

11. हैयङ्गवीनमादाय घोषवृद्धानुपस्थितान्।
नामधेयानि पृच्छन्तौ वन्यानां मार्गशाखिनाम् ॥
హైయంగవీన మాదాయ ఘోషవృద్ధానుపస్థితాన్ |
నామధేయాని పృచ్ఛన్తౌ వన్యానాం మార్గశాఖినామ్ ||

భావము : అప్పుడే చేసిన నేతిని కానుకగా తీసికొని వచ్చిన గొల్ల పల్లెలలోని వృద్ధులను దారిలోని అడవిచెట్ల యొక్క పేర్లను అడిగి తెలిసికొనుచూ ఆ రాజదంపతులు ప్రయాణము సాగించిరి.

*12. काप्याभिख्या तयोरासीद् व्रजतोः शुद्धवेषयोः।
हिमनिर्मुक्तयोर्योगे चित्राचन्द्रमसोरिव ॥
కాప్యాభిఖ్యా తయోరాసీద్ వ్రజతోః శుద్ధవేషయోః |
హిమనిర్ముక్తయోర్యోగే చిత్రాచంద్రమసోరివ ||

భావము : ప్రకాశవంతమైన వేషము గలవారై వెళ్లుచున్న ఆ సుదక్షిణా దిలీపులకు, మంచుకాలము గతించిన తరువాత, పూర్ణిమనాటి రాత్రి ఒక్కచోటనే కలసియున్న చిత్రా, చంద్రుల వలె చెప్పనలవిగాని శోభ కలిగియుండెను

13. तत्तद भूमिपतिः पत्यो दर्शयन प्रियदर्शनः|
अपि लचितमध्वानं बुबुधे न बुधोपमः ॥
తత్తద్భూమిపతిః పత్న్యై దర్శయన్ ప్రియదర్శనః |
అపి లంఘితమధ్వానం బుబుధే న బుధోపమః ||

భావము : అందమైనవాడు, బుధుని వంటి జ్ఞానము కలిగినవాడు. అయిన ఆ దిలీప మహారాజు మార్గమునందలి అద్భుతమైన వస్తువులను భార్యకు చూపించుచు ఆ సంతోషముతో దాటిపోయిన ప్రదేశములను కూడా ఎఱుగకుండెను.

14. स दुषप्राप्ययशाः प्रपादाश्रमं श्रांतवाहनः ।
सायं संयमिनस्तस्य महर्षेर्महिषीसखः ॥
సదుష్ప్రాయశాః ప్రాపదాశ్రమం శ్రాన్తవాహనః |
సాయం సంయమినస్తస్య మహర్షి ర్మహిషీసఖః ||

భావము: ఇతరులకు పొందశక్యము కానటువంటి కీర్తి గల ఆ దిలీప మహారాజు తన పట్టపురాణితో కలసి, సాయంకాలమున తన గుర్రములు అలసిన సమయమునకు నియమవంతుడైన ఆ వశిష్ఠ మహర్షి ఆశ్రమమునకు చేరెను

*15. वनातराद्‌पावृतै: समितकुशफलाहारै:
पूर्यमाणमदृश्याग्नि प्रत्युद्‌यातैस्तपस्विभिः।।
వనాంతరాదుపావృత్తైః సమిత్కుశఫలాహరైః |
పూర్యమాణమదృశ్యాగ్ని ప్రత్యుద్యాతైస్తపస్విభిః ||

భావము : దిలీపుడు ఆశ్రమమునకు చేరిన సమయమునకు వేరొక అడవి నుండి సమిధలు, దర్భలు, పండ్లు మొదలగునవి తీసికొని వచ్చుచున్న మునులు, తమకు త్రేతాగ్నులు అదృశ్యరూపముతో ఎదురేగగా వచ్చి ఆశ్రమమును ప్రవేశించుచుండిరి.

16.आकीर्णमृशपत्नीषीपत्नीनामुटजद्‌वाररोधिभि: |
अपत्यैरिव नीवारभागधेयोचितै गैः ।।
ఆకీర్ణమృషిపత్నీ నా ముటజద్వారరోధిభిః |
అపత్యైరివ నీవారభాగధేయోచితైర్మృగైః ||

భావము : పర్ణశాలల ద్వారముల వద్ద మునిపత్నులు పంచి పెట్టు నీవార ధాన్యమునకు అలవాటుపడిన లేళ్లు, ఆ మునిపత్నుల యొక్క బిడ్డలా అనునంత ప్రేమతో వారిచుట్టూ మూగుచున్న లేళ్లతో ఆ ఆశ్రమము నిండియున్నది.

*17. सेकान्ते मुनिकन्याभिस्तत्क्षणजितवृक्षकम ।
विश्वासाय विहङ्गानामालवालाम्बुपायिनाम् ।।
సేకాన్తే మునికన్యాభి స్తతక్షణాజ్ఞతవృక్షకమ్ |
విశ్వాసాయ విహంగానామాలవాలాంబుపాయినామ్ ||

భావము : ఆశ్రమములో మునికన్యలు మొక్కలకు నీళ్లు పోసి, పాదులలోని నీళ్ళను త్రాగునట్టి పక్షులు బెదిరి పోకుండుటకు, ఆ మొక్కలను వెంటనే వదిలి. ఇవతలకు వచ్చుచుండిరి.

*18.आतपात्ययसंक्षिप्तनीवारसू निषादिभि: |
मृगैर्वर्तितरोमन्थमुटजाङ्गणभूमिषु ।।
ఆతపాత్యయ సంక్షిప్త నీవారాసు నిషాదిభిః |
మృగైర్వర్తిత రోమర్థముటజాంగణభూమిషు ||

భావము : ఆశ్రమములో ఎండ పోయిన తరువాత పర్ణశాలల ముంగిళ్ళలో నీవార ధాన్యమును ప్రోగుచేసిన తరువాత, అక్కడకు వచ్చి పడుకొని జింకలు | నెమరువేయుచుండినవి.

19.अभ्युत्थीताग्निपिशुनौरतिथीनाश्रमोंमुखान |
पुनानं पवनोद्धतैधूमैराहुतिगन्धिभिः ।।
అభ్యుర్థితాగ్ని పిశునైరతిథీనాశ్రమోన్ముఖాన్ |
పునానం పవనోదూతై ర్ధూ మైరాహుతి గన్థిభిః ||

భావము : ప్రజ్వలించుచున్న త్రేతాగ్నులను సూచించుచూ, ఆహుతుల సుగంధమును మోసుకొని వచ్చుచున్న గాలి ఆశ్రమమునకు వచ్చుచున్న అతిథులను పవిత్రులనుగా చేయుచుండెను.

*20. अथ यन्तारमादिश्य धुर्यान विश्रामयेति सः|
तामवारोहयत् पत्नी रथादवततार च ॥
అథ యనారమాదిశ్య ధుర్యాన్ విశ్రామయేతి సః |
తామవారోహయత్ పత్నీం, రథాదవతతార చ ||

భావము : తరువాత దిలీప మహారాజు గుర్రములను విశ్రమింప చేయుమని సారథిని ఆజ్ఞాపించి, రథము నుండి భార్యను దింపి, తానును దిగెను.

# सुदक्षिणा दिलीपः


సంస్కృతం
DEGREE - FIRST YEAR
CBCS SYLLABUS
FOR ALL UNIVERSITIES IN A.P